

కర్ణాటక శాస్త్రీయ సంగీతాన్ని ఆలపిస్తున్న హారిణి, మృదురవళి

## హారిణి, మృదురవళి సంగీతం అద్భుతం

సైఫాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త: హారిణి, మృదురవళి నిర్వహించిన కర్ణాటక శాస్త్రీయ సంగీతం ప్రేక్షకులను అలరించింది. నందప్రభ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సిరి, సిరి, మువ్వ' హిరణ్య వర్ణాం హారిణీం.. వరవీణ 'మృదు పాణిం' దర్భ హారిణి, మృదురవళి'ల గాత్ర యుగళం సంగీత ప్రియులను కనువిందు చేశారు. ఈ గాత్ర యుగళంకు మృదగం కృష్ణ, గటం చంద్రకాంత్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని వారిని అభినందించారు. రవీంద్రభారతిలో జరిగిన కర్ణాటక సంగీత కార్యక్రమంలో హారిణి, మృదురవళి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త



న్యూఇయర్ వేడుకలపై

# డ్రగ్స్ ముఠా కన్ను

**విదేశాల నుంచి పెద్దఎత్తున దిగుమతి**

**యువత ఆకట్టుకునేందుకు కొత్తమార్గాల అన్వేషణ**

**నిర్వాహకులతో చీకటి ఒప్పందాలు**



హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త: న్యూఇయర్ అంటేనే యువతలో అదొక జోష్. ఇక నగరం విషయానికొస్తే ఈజోష్‌ను ఊహించలేము కూడా. ఫ్రెండ్స్‌తో పాటు ఫ్యామిలీ కలిసి ఎంజాయ్ చేసే అవకాశాలు ఇక్కడ ఎక్కువే. అంతే కాదు ఉన్నత కుంటుంబాల నుండి ఐటీ ఉద్యోగులు, బీటెక్, డిగ్రీ స్టూడెంట్స్ తమ స్నేహితులతో కలిసి డిసెంబర్ 31ఆకాశమే అద్దుగా ఎంజాయ్ చేయాలని అనుకుంటారు. అయితే వీరిలో మద్యం సేవిస్తూ డీజే సౌండ్స్‌కు స్టెప్పులేసే వారు కొందరైతే.. మరికొ ందరు మత్తు జోష్‌కు నిషాను కూడా కోరుకుంటారు. దీంతో డ్రగ్స్ కొకైన్, గంజాయిని స్వీకరించేందుకు వారు ఆసక్తి చూపుతున్నారు. ఇందుకోసం డ్రగ్స్, కొకైన్‌ల కోసం మార్గాలను అన్వేషిస్తున్నారు. పాత కస్టమర్ల ద్వారా డీలర్లను ఆశ్రయిస్తున్నారు. మరోవైపు ఆన్‌లైన్ మార్గం ద్వారా డ్రగ్స్‌ను దిగుమతి చేసుకుంటున్నట్లు సమాచారం.

**గుట్టు చప్పుడు కాకుండా..** గత అనుభవాలను పరిశీలిస్తే.. న్యూ ఇయర్ వేడుకలకు దేశవిదేశాల నుండి ఎంతో ఖరీదైన డ్రగ్స్‌ను కిలోల కొద్దీ దిగుమతి చేసుకొని కస్టమర్లకు సరఫరా చేస్తూ అనేక మంది పట్టుబడ్డారు. అయినప్పటికీ అప్పటి నుండి నేటి వరకు కూడా డ్రగ్స్ వినియోగం ఏమాత్రం తగ్గలేదనుకోవచ్చు. ప్రధానంగా నైజీరియన్లు, ఆఫ్రికన్ దేశస్తులు నగరాన్ని టార్గెట్ చేసుకొని ఇక్కడి యువతకు వీటిని అలవాటు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈక్రమంలోనే సినీ ఇండస్ట్రీ సైతం డ్రగ్స్‌కు బానిసైన విషయాన్ని కూడా పోలీసులు అనేకసార్లు అధికారికంగా ధృవీకరించారు. అటుసామాన్యులు సైతం డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారు. ఇది సాధారణ రోజుల్లో జరిగే విషయం అయినప్పటికీ, న్యూఇయర్ వేడుకలే లక్ష్యంగా సాగే డ్రగ్స్ సరఫరాను ఎవరూ ఊహించలేరు. ప్రధానంగా నగరంలో పబ్‌కల్చర్‌కు ఎక్కువగా అలవాటు పడ్డ యువతీ యువకులే కాకుండా అనేక మంది స్టూడెంట్స్ కూడా దీనికి బానిసైనట్లు తెలుస్తోంది. ఇలాంటి వారికి నిత్యం డ్రగ్స్ సరఫరా చేసే డీలర్లు కూడా నగరంలో పెరిగి పోయారంటే పరిస్థితిని ఊహించుకోవచ్చు. తాజాగా న్యూఇయర్ వేడుకలకు డీలర్లు అదేపనిలో ఇందుకోసం నగరానికి పలుమార్గాల ద్వారా పోలీసులకు చిక్కకుండా గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది.

**కస్టమర్ల నుండి ముందస్తు బుకింగ్..**
నగరంలో డ్రగ్స్ మాఫియాను అరికట్టేందుకు ఇప్పటికే మూడు కమీషనరేట్‌ల పరిధిలోని పోలీసులు ఇప్పటికే కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. దీంతో పోలీసులు సైతం న్యూఇయర్ వేడుకలకు డ్రగ్స్ సరఫరాను అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశ్యంతో పలువిధాలుగా డ్రగ్స్ పంపిణీపై నిఘాను పెంచారు. దీంతో పోలీసులకు చిక్కకుండా డ్రగ్స్ సరఫరాదారులు, డీలర్లు, జాగ్రత్త పడుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఒక పకడ్బందీగా డ్రగ్స్‌ను తమ కస్టమర్లకు అందించాలనే లక్ష్యంతో పాటు వారి వల్ల ఎలాంటి ప్రమాదం లేదని తెలుసుకున్న వారికి మాత్రమే ఈఏడాది న్యూఇయర్ వేడుకలకు డ్రగ్స్ సరఫరా చేయాలని సరఫరాదారులు నిర్ణయించినట్లు సమాచారం. ఈక్రమంలోనే తమ కస్టమర్ల నుండి అడ్వాన్స్‌లు సైతం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక వారికి డ్రగ్స్ సరఫరా చేయడమే లక్ష్యంగా తీవ్ర కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది.

అక్కడ రోడ్డు దాటాలంటే..

# ప్రాణాలతో చెలగాటమే

- పాదచారులను ఢీకొడుతున్న వాహన దారులు
- గాయాల పాలవుతున్న వైనం
- జాగ్రత్త చర్యలు చేపట్టాలంటున్న జనం



రసూల్‌పురా జంక్షన్ వద్ద రోడ్డు దాటుతున్న ప్రజలు

అయ్య బాబోయ్ అక్కడ రోడ్డు దాటాలంటే ప్రాణాలతో చెలగాటమే. ఏవైపు నుంచి ఏ వాహనం వచ్చి ఢీ కొంటుందో అని భయం భయంగా రోడ్డు దాటాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ప్రతి రోజు పాఠశాల, కళాశాలకు వెళ్లిన తమ చిన్నారులు తిరిగి ఇల్లు చేరుకునే దాకా తమకు తీవ్ర ఆవేదనగా ఉంటుందని పలువురు తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి ప్రజలు రోడ్డు సులువుగా దాటేందుకు సహకరించాలని పై బస్తీల ప్రజలు కోరుతున్నారు.

బేగంపేట డిసెంబరు 4, ప్రభాతవార్త : బేగంపేట ప్రధాన రోడ్డుకు ఇరువైపుల అధిక సంఖ్యలో బస్తీలు ఉన్నాయి. ఆయా బస్తీల నుంచి ప్రతి రోజు వందలాది మంది బస్కెళ్లాలన్నా, బడికి పోవాలన్నా, రద్దీగా ఉండే రోడ్డు దాటి వెళ్లాల్సి వస్తుందని ప్రజలు ఆందోళణ చెందుతున్నారు. బేగంపేటలో రసూల్‌పురా జంక్షన్‌కు ఒక వైపు పాటిగడ్డ, ఎన్‌బిటినగర్, వికార్‌నగర్ ప్రకాశంనగర్, ఎక్స్‌టెన్షనలు ఉండగా మరోవైపు అన్నానగర్, రసూల్‌పురా పరిధిలోని పలు బస్తీలు ఉన్నాయి. ఇంకొక వైపు అల్లంతోటబాయి, చికోటిగార్డెన్, మయూరిమార్గ్, శ్యాంలాల్ బిల్డింగ్, తాతాచారి కాలనీ, ద్వారక్‌దాస్‌కాలనీ భగవంతపూర్, మోతీలాల్ నెహ్రూనగర్ లు ఉన్నాయి. ఆయా ప్రాంతాల నుంచి ప్రతి నిత్యం ప్రజలు బస్సెక్కాలన్నా, బడికి పోవాలన్నా రోడ్డు దాటి వెళ్లాల్సి వస్తుంది. ఈ క్రమంలో ప్రధాన రోడ్డుపై వేగంగా వచ్చే వాహనాలు రోడ్డు దాటుతున్న వారిని గుర్తించక కొన్ని సార్లు ఢీకొడుతుండటంతో పాదాచారులు తీవ్రంగా గాయపడిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. శ్యాంలాల్ బిల్డింగ్ తాతాచారి కాలనీల నుంచి ప్రతి రోజు పదుల సంఖ్యలో చిన్నారులు రోడ్డు దాటి వచ్చి పాఠశాలలో చదువు కుంటారు. అలాగే అల్లంతోటబాయి, మయూరి మార్గ్, చికోటి గార్డెన్‌ల నుంచి ఇతర ప్రాంతాల్లో విద్యను అభ్యసించే విధ్యార్థులు రోడ్డు దాటి వెళ్లి బస్సెక్కాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. ఈ ప్రాంతంలో ఒక్క ప్రాంతంలోనే ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించారు. గతంలో పాస్‌పోర్ట్ ఆఫీసు ముందు ఉన్న ఫుట్ ఫాత్ బ్రిడ్జిని అధికారులు తొలగించారు. ఈ ప్రాంతానికి కొన్ని అడుగుల దూరంలోనే రసూల్‌పురా మెట్రో స్టేషన్ ఉంది. అయితే ఎక్కువ మంది ప్రజలు రోడ్డును నేరుగా దాటుతుంటారు. ఈ సమయంలో వేగంగా వచ్చే బస్సులు, ఇతరత్రా వాహనాలు వేగాన్ని నియంత్రించలేక రోడ్డు దాటే వారిని ఢీకొంటున్నారు.

## ఇందిరానగర్‌లో కబ్జాకు గురైన భూమిని కాపాడుతాం : బిజెపి నేతలు



బస్తీబాటలో పాల్గొన్న బిజెపి శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 4, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఇంద్రానగర్ బస్తీలో ఉన్న స్థలాలు కబ్జా కోరల్లో నుంచి కాపాడాలని స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు ఆదివారం కూకట్‌పల్లికి చెందిన బిజెపి శ్రేణులు బస్తీబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు హరీష్‌రెడ్డి, కూకట్‌పల్లి బిజెపి ఇన్‌చార్జీ మాధవరం కాంతారావు, బిజెపి నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావుల ఆధ్వర్యంలో బస్తీబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రానగర్‌లో కబ్జాకు గురైన భూమిని పరిశీలించారు. అధికార పార్టీ అండదండలతో ఇక్కడి భూమి కబ్జాకు గురైందని తిరిగి స్వాధీనపరుచుకుందామని ఇంద్రానగర్ వాసులకు బిజెపి జిల్లా నాయకులు హామి ఇచ్చారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో అధికార పార్టీ ఆగడాలకు చెక్కుపెట్టే సమయం ఆసన్నమైందని ప్రజలు భయపడవద్దని బిజెపి పార్టీ నిరంతరం మీకు అండగా ఉంటుందని ఇంద్రానగర్ వాసులకు హామి ఇచ్చారు.

## విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలి

**జాతీయ బీసీ సంక్షేమసంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాధర్నా**



మహాధర్నాలో విద్యార్థులతో కలసి నినాదాలు చేస్తున్న ఆర్.కృష్ణయ్య

ధర్నాచౌక్, డిసెంబర్ 4, ప్రభాతవార్త: పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ మరియు గురుకుల విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో వేలాది మంది విద్యార్థులతో కలసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు జి.అంజి ల ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి కృష్ణయ్య మాట్లాడుతూ ఇటీవల నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, గత ఐదు సంవత్సరాల క్రితం ధరల ప్రకారం నిర్ణయించిన మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లనే నేటికీ కొనసాగించటం వల్ల హాస్టల్‌లో మెనూ పాటించటానికి డబ్బులు సరిపోక విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్‌లో ఉండి చదువుకునే పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి రాకపోవటం దుర్మార్గమని మండిపడ్డారు. నేటి విద్యార్థులే రేపటి ఇంజనీర్లు, డాక్టర్లు, శాస్త్రవేత్తలు, పాలకులు అటువంటి విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడితే భావి భారత పౌరులు ఎలా అభివృద్ధి చెందుతారు, జ్ఞాన సమాజం ఎలా ఏర్పడుతుందని ప్రశ్నించారు. ఉద్యోగుల జీతాలు, ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు, చివరకు వృద్ధాప్య పింఛన్లు సైతం పెంచిన ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కాలేజి హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు నెలకు 1500 నుండి మూడు వేలకు పెంచాలని, పాఠశాల హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు 950 నుండి రెండు వేలకు పెంచాలని కాస్మోటిక్ చార్జీలు నెలకు 500లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్, ఫార్మసీ, పీజీ, డిగ్రీ, ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ, ఈబీసీ విద్యార్థుల పూర్తి ఫీజుల స్కీంను పునరుద్ధరించాలని ఫీజుల బకాయిలు 3,500 కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బీసీలకు జనాభా ప్రకారం అదనంగా మరో 240 బీసీ గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు 300 కాలేజీ హాస్టళ్లు కొత్తగా ప్రారంభించాలని ఐఐటి, ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీ రియంబర్స్‌మెంట్ పథకం విస్తరింపచేయాలని, బీసీ కాలేజీ హాస్టళ్లకు, గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు సతీష్, టి.రాజ్‌కుమార్, అనంతయ్య, నిఖిల్, భాస్కర్, మల్లేష్, ప్రభాకర్, వంశీ, సందీప్, పరసురామ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహకారంతో మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి

**మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, డిసెంబర్ 4 ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ సహకారంతో మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని విద్యాశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కిందకు వచ్చే 10వ డివిజన్ కుర్మల్‌గూడలో రూ.2.40 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు అదే విధంగా 28వ డివిజన్‌లోని దావూద్‌ఖాన్‌గూడలో రూ.3 కోట్లతో నిర్మించనున్న ప్రభుత్వ పాఠశాల భవనానికి మంత్రి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, స్థానిక కార్పొరేటర్లు బొద్రమోని రోహిణి రమేష్ ముదిరాజ్, సూర్ణగంటి అర్జున్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, నాయకులతో కలిసి శ్రీకారం చుట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌తో పాటు పురపాలక శాఖ మంత్రి అందిస్తున్న సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నామని వెల్లడించారు. నియోజకవర్గంలో ప్రజలకు మౌళిక సదుపాయాలను కల్పించడంతో పాటు ముఖ్యమైన చెరువుల సుందరీకరణ తదితర అభివృద్ధి పనులను చేయిస్తున్నామని అన్నారు. మెగా సంస్థ వారి తరపున నియోజకవర్గంలో 4 ప్రభుత్వ పాఠశాలలకు రూ.12 కోట్లతో కొత్త భవనాలను నిర్మిస్తున్నామని ఆమె వివరించారు. మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, భాగ్యనగర్ సొసైటీ ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, వైస్ ఛైర్మన్ బంగారు బాబు, పలువురు నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## లోకో పైలట్‌గా విధులు నిర్వహిస్తున్న యువతి అదృశ్యం



అదృశ్యమైన వాసవి (పాతచిత్రం)

సంజీవరెడ్డి నగర్, నవంబర్ 4 ప్రభాతవార్త : బయటకు వెళ్తున్నాని చెప్పి వెళ్ళిన యువతి అదృశ్యమైన సంఘటన సంజీవరెడ్డినగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్‌పెక్టర్ ముత్తుయాదవ్ తెలిపిన వివరాల ప్రకారం సనత్‌నగర్‌లో నివాసం ఉంటున్న వాసవి (26) సికిం ద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో లోకో ఫైలెట్‌గా విధులు నిర్వహిస్తుంది. నవంబర్ నెల 30వ తేదీన సాయంత్రం వాసవికి తండ్రి భాస్కర్‌రావు ఫోన్ చేయగా, వాసవి ఫోన్ రిసీవ్ చేయకపోవడంతో ఆమె ఉంటున్న ఇంటి యజమానికి ఫోన్ చేసి విచారించాడు. ఇంటి యజమాని ఫోన్‌లో అదే రోజు సాయంత్రం 4గంటల ప్రాంతంలో బయటకు వెళ్తున్నానని చెప్పి తాళం చెవి ఇచ్చి వెళ్ళిందని తండ్రి భాస్కర్‌రావుకు తెలిపాడు. కాగా అదేరోజు రాత్రి 12గంటలకు ఇంటి యమజాని సాయంతో తాళం తెరిచి చూడగా ఫోన్ ఇంట్లోనే ఉందని తండ్రి ఫిర్యాదు మేరుకు అదృశ్యమైన యువతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్‌పెక్టర్ ముత్తుయాదవ్ తెలిపారు.

## ప్రభుత్వ స్థలాలను కాపాడడంలో ప్రభుత్వ అధికారులు విఫలం



పార్కు వద్ద ధర్నా చేస్తున్న స్థానికులు, బిజెపి నాయకులు

నిజాంపేట్, డిసెంబర్4 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పార్కులు, ప్రభుత్వ స్థలాలను కాపాడడంలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారని బిజేపి నాయకులు మండిపడ్డారు. ఆదివారం ఝాన్సీలక్ష్మీభాయి పార్కును కాపాడాలని బిజేపి నాయకులు స్థానికులతో పార్కు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజేపి నాయకులు మాట్లాడుతూ సర్వే నెంబర్146లో ప్రభుత్వ స్థలం 5.1ఎకరాలు ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులు చూపిస్తున్నాయని, కానీ ఇప్పటి వరకు ఖాళీగా ఉన్న ఈ స్థలంలో కోర్టు ఆర్డర్స్, రెవెన్యూ, మున్సిపల్ అనుమతులు లేకుండా కొందరు పార్కు స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. గత 20రోజుల క్రితం కబ్జాదారులు పార్కు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో సెక్యూరిటీని నియమించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. అధికార పార్టీ అండదండలతో భూమిని కబ్జాకు ప్రయత్నిస్తున్నవారిని అడ్డుకొని తీరుతామని, ప్రభుత్వ భూములు, పార్కు స్థలాలను కాపాడే వరకు పోరాడతామన్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు పార్కు చుట్టూ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను తొలగించి స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ బిజేపి అధ్యక్షుడు ఆకుల సతీష్, బిజేపి నాయకులు అమలేశ్వరి, చంద్రమౌళి, డాక్టర్‌రాజు, సత్యనారాయణ, అరుణ్ రావు, మదన్‌గౌడ్, ప్రసాద్‌రావు, కృష్ణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

నానక్‌రాం గూడలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటి రాశిఖన్నా



## ఘంటసాల శతజయంతిని సినీ పరిశ్రమ విస్మరించడం బాధాకరం

**తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి**

చిక్కడపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త: వేల పాటలను పాడి తెలుగు సినీ పరిశ్రమఅభివృద్ధిలో భాగస్వామిగా అయిన ఘంటసాల శతజయంతిని సినీ పరిశ్రమ విస్మరించి స్తబ్దగా ఉండడం బాధాకరమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. అమరగాయకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు శతజయంతి సందర్భంగా ప్రముఖ గాయకుడు చింతలపూడి త్రినాథరావుకు 'గానకంఠీరవ' బిరుదు ప్రదానోత్సవ కార్యక్రమం ఆదివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ అధినేత్రి శ్యామ గాయత్రి మ్యూజిక్ అకాడమి అధినేత్రి, గాయని చిల్లా శివపార్వతి ఆధ్వర్యంలో జరిగింది. త్రినాథరావు మానవీయత గల మధురగాయకుడు అని అన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ రాబోయేకాలంలో ఎన్టీఆర్, ఏఎన్నార్ జయంతులు విస్మరించరని భావిస్తున్నానని అన్నారు. చిత్రమంటేనే చిత్ర విచిత్ర పరిశ్రమ అని చమత్కరించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ఘంటసాల మాస్టారికి సంవత్సరంపాటు 366 రోజుల నిత్య స్వరార్చన చేసి మహా యజ్ఞం పూర్తి చేసిన సందర్భంగా 'స్వరకిన్నెర' త్రినాథరావు ఆధ్వర్యంలో 'ఘంటసాల మాస్టారికి 366 పాటల పల్లవులతో స్వరనీరాజనం' అద్భుతంగా సాగింది. విజయశ్రీ సాంస్కృతిక సంస్థ(విజయవాడ)చే 'ఘంటసాల జీవన సాఫల్య పురస్కారం', విశ్వగురు వరల్డ్ రికార్డ్స్‌చే 'రెండు అంతర్జాతీయ రికార్డుల ధృవీకరణ పత్రాల అందించే కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై సత్కరించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా ఎస్వీ బిసి పూర్వ ముఖ్యనిర్వహణాధికారి పాలకుర్తి మధుసూదన్ రావు, త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దన మూర్తి, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, రాగమయి పాల్గొంటారన్నారు.

## ఎయిర్‌ఫోర్స్‌కుటుంబాల సంక్షేమం కోసం కృషి : ఎయిర్ మార్షల్ కోమలా చంద్రశేఖర్




జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

నేరెడ్‌మెట్, డిసెంబర్ 4 ప్రభాతవార్త: ఎయిర్‌ఫోర్స్ కుటుంబాల సంక్షేమం, శ్రేయస్సు కోసం కృషి చేస్తానని ఎయిర్ ఫోర్స్ అకాడమి దుండిగల్ కమాడెంట్ ఎయిర్ మార్షల్ కోమలా చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఎయిర్‌ఫోర్స్ అసోసియేషన్ తెలంగాణ, ఏపీ శాఖ సభ్యుల వార్షిక సర్వసభ్య సమావేశాన్ని వాయుపురి రిక్రియేషన్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించారు. శాఖ అధ్యక్షుడు రిటైర్డ్ వింగ్ కమాండర్ టీజే రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధ్యక్షుడు రిటైర్డ్ వింగ్ కమాండర్ టి. వాసుదేవ రెడ్డి సహకారంలో సమావేశాన్ని నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్టేషన్ కమాండర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ బేగంపేట్ గ్రూప్ కెప్టెన్ మనోరంజన్ దాస్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అత్యున్న శౌర్యపురస్కారం మహావీర్ చక్ర యొక్క ఏకైక రశీదు అయిన రిటైర్డ్ ఎయిర్ వైస్ మార్షల్ సివి పార్కర్ నాన్ జనేరియన్‌కు వారి కుటుంబ సభ్యులకు సన్మానం చేశారు. దీంతో పాటు మరో 13 మంది అక్టోజెనేరియన్లకు సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. సిబీఆర్ ప్రసాద్, డబ్ల్యూఓ బుచ్చిరెడ్డి అసోషియేషన్ సభ్యుల సంక్షేమం కోసం అసోషియేషన్‌కు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శిల్పకళా అకాడమి శిల్ప ఆధ్వర్యంలో చిన్నారులు, మహిళలు నృత్యాలు చేయడం, పాటలు పాడి ఆకట్టుకున్నారు.

## మానవసేవే మాధవ సేవగా అందరు సేవలు అందించాలి

**రాష్ట్రపతి అవార్డు గ్రహీత రజిని పిలుపు**



వృద్ధ మహిళలకు బ్లాకెట్స్ పంపిణి చేస్తున్న రజిని

సైఫాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త: మానవసేవే మాధవసేవగా భావించి నిరుపేద వృద్ధ మహిళలను అదుకోవాల్సి న బాధ్యత అందరిపైన ఉందని స్కౌట్ అండ్ గైడ్‌లో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, కర్తవ్య ఫౌండేషన్ సామాజిక కార్యకర్త, కాచిగూడ రైల్వే స్టేషన్ సూపర్‌వైజర్ బి.రజిని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద మహిళల జీవితాలు చాలా దర్బరంగా ఉన్నాయని రెక్కాడితేగాని డొక్కాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శీతకాలన్ని దృష్టిపెట్టుకుని శ్రీకర సత్యసేవా సహకార సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం నాడిక్కడ వృద్ధ మహిళలకు ఆమె ఉచితంగా బ్లాకెట్స్ పంపిణి చేసిన సందర్బంగా మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంక్షేమం కోసం ఆనేక పథకాలను చేపడుతున్నాయని, అయితే మహిళలు వృద్దులుగా అయ్యేప్పటికి ఎవరు పట్టించుకోవడం లేదని విచారం వ్యక్తం చేశారు. వృద్ధ మహిళల కోసం ప్రత్యేకంగా విరివిరిగా అశ్రమాలను ఏర్పాటు చేసి అదుకోవాలని, అలాగే స్వచ్ఛంద సంస్ధలు, అభ్యుదయ వాదులు, ప్రజా సంఘాలతోపాటు అందరు అదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాను కాచిగూడ రైల్వే స్టేషన్‌లోని రిజర్వేషన్ కౌంటర్‌కు సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నదని, తన వద్దకు వచ్చే మహిళలను అప్యాయంగా పలకరించి సేవలు అందిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమానికి సమాఖ్య వ్యవస్ధాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ అధ్యక్షత వహించగా, సమాఖ్య సభ్యుడు మనిగండ్ల శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం

ఎల్.బి.నగర్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:మైనార్టీ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఎల్బీనగర్ నియోజకవర్గం క్రైస్తవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రేవరెండ్ ఎం.దేవానంద్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లోని సెయింట్ మ్యాథ్యూస్ ఫుల్ గోస్పెల్ చర్చిలో ఆదివారం జరిగిన సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యుత్తమ ఆధునిక ప్రమాణాలతో క్రైస్తవుల సమాధుల తోట నాగోల్ పతుల్లాగుడాలో నిర్మించడం పట్ల సమావేశంలో హర్షం వ్యక్తం చేశారు. సమాధుల తోట ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంగళవారం ఉదయం 10గంటలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారని నియోజకవర్గ పరిధిలోని పాస్టర్లు, క్రైస్తవ నాయకులు, క్రైస్తవులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో ప్రధానకార్యదర్శి డాక్టర్ కెవిఎన్ జకాబ్, కోశాధికారి జి.ఏసుపాదం, ప్రతినిధులు బివి.ప్రసాద్, ఐజెఎస్ సుదర్శన్, పరమేశ్వర్‌రెడ్డి, జి.సురేష్‌కుమార్, కె.సికామని, బి.ఎల్యాషా, దీపికచౌదరి, దీనకుమారి పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించదగినవి

**మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : ఏసుక్రీస్తు బోధనలు ప్రతీ ఒక్కరూ ఆచరించదగినవని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొఆన్నరు. శనివారం రాత్రి సనత్‌నగర్‌లోని వెల్ఫేర్ గ్రౌండ్‌లో యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు మార్గం వీడి సన్మార్గంలో పయనించాలని ఏసుక్రీస్తు బోధనలు తెలియజేస్తున్నాయని అన్నారు. డిసెంబర్ నెల వచ్చిందంటే ప్రపంచ మొత్తం క్రిస్మస్ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకుంటారని చెప్పారు. క్రీస్తు పుట్టినరోజు డిసెంబర్ 25న క్రిస్మస్‌ను సంతోషంగా నిర్వమించుకుంటారని పేర్కొన్నారు. ఈ క్రిస్మస్ వేడుకలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర ఆదేశాల మేరకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. నిరుపేతలకు కూడా పండుగను ఎంతో సంతోషంగా జరుపుకోవాలనే ప్రభుత్వం నూతన వస్త్రాలను గిఫ్ట్ ప్యాక్‌గా అందిస్తున్నట్లు తెలిపారు. అదేకాకుండా ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా డిన్నర్‌లను ఏర్పాటు చేస్తున్న విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కొలన్ లక్ష్మీబాల్‌రెడ్డి, జాన్‌వెస్లి, పాస్టర్ అబ్రహం, విలియం, మైఖేల్‌ప్రసాద్, శ్రీనివాస్, విల్సన్, దయారక్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు రిజర్వేషన్లు పెంచాకే బిజెపి ఓట్లు అడగాలి

**ఓయూ జేఏసీ అధ్యక్షులు ఎల్చాల దత్తాత్రేయ**



సమావేశంలో మాట్లాడుతున్న జెఎసి అధ్యక్షులు దత్తాత్రేయ, అశోక్‌యాదవ్ తదితరులు

హైదరాదాద్, డిసెంబర్ 4, ప్రభాతవార్త: దేశజనాభాలో సగభాగమున్న బిసిల రిజర్వేషన్లను ఈ శీతాకాల పార్లమెంటరీ సమావేశాల్లోనే పెంచాలని ఓయూ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ ఎల్చాల దత్తాత్రేయ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓయూ జేఏసీ నాయకులు ఎల్చాల దత్తాత్రేయ, అశోక్‌యాదవ్‌లు మాట్లాడుతూ ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను తక్షణమే అమలు చేసిన మోదీ బిసిలకు మాత్రం మమొండి చేయి చూపాడని బిసి ప్రధాని అని చెప్పుకునే మోదీ నిజమైన బిసినా డూప్లికేట్ బిసినా తెలియాల్సి న అవసరం ఉందన్నారు. ఎవరి జనాభా ఎంతో తేల్చకుండా కేవలం ఆరుశాతం ఉన్నఅగ్రవర్ణ పేదలకు 10శాతం రిజర్వేషన్లు ఇచ్చిన మోదీ జనాభాలో సగభాగమున్న బిసిలకు చేసింది. మీలేదని ఇప్పటికైనా మోదీ బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని బిసిల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని అన్నారు. అలాగే బిసికులగణన చేసి విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ అంశాలల్లో తక్షణం బిసిలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తేకపోతే ఈపార్లమెంట్ సమావేశాల్లోనే దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాల విద్యార్థి యువజన కార్మిక కర్షక ప్రజాసంఘాలతో ప్రత్యేక కార్యాచరణతో ఛలో ఢిల్లీ కార్యక్రమానికి శ్రీకారం చుడతామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రవీందర్ నాయక్, అనిల్ ప్రజాపతి, శ్రావణ్, రవితేజ, సత్యపాల్, వంశీ కృష్ణ, నవీన్, శోభన్, తిరుపతి పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మలక్‌పేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త:బిజెపి మోసాన్ని ఎండగాడుతో డిసెంబర్ 19న చలో ఢిల్లీ మాదిగలల్లొల్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్పిఎస్ జాతీయ ప్రధానకార్యదర్శి బట్టు దాస్‌రావు పేర్కొన్నారు. మలక్పేట నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమంలో ఆదివారం కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలో ఢిల్లీ కార్యక్రమానికి రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి గంటా సుదర్శన్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొల్తూర్ కృష్ణమాదిగ, ఇమ్మడి నాగయ్య, రాజు, వెంకన్న, గణేష్, పవన్, నవీన్ పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే



కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా అవసరమైన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మార్నింగ్‌వాక్‌లో భాగంగా గడ్డిఅన్నారం డివిజన్ కృష్ణవేణినగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళారు. చైతన్యపురి మెట్రో దగ్గర పార్కింగ్ స్థలం వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళాలి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవానిప్రవీణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, రమణారెడ్డి, ప్రతిక్, విక్కీ పాల్గొన్నారు.

**ఫతుల్లాగూడలో రేపు మంత్రి కేటీఆర్ స్వర్గధామం ప్రారంభోత్సవం**

నాగోల్ డివిజన్ పరిధిలోని ఫతుల్లాగూడలో అంతర్జాతీయ ప్రమాణాలతో నూతనంగా నిర్మించిన సర్వ మతాలతో కూడిన స్వర్గధామాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఫతుల్లాగూడలోని స్వర్గధామాన్ని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పలువురు అధికారులు పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గధామం నిర్మాణం పనులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కేటీర్ ఎంతో ఇష్టంగా స్వర్గధామాన్ని ఈ నిర్మాణం పనులకు సహకారం అందించి ఆధునిక హంగులతో హిందూ, ముస్లిం, క్రిస్టియన్స్ కోసం ఆసియాలోనే నంబర్‌వన్ స్మశానవాటికగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. మంగళవారం ఉదయం మంత్రి కేటీఆర్ ప్రారంభోత్సవం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నారని తెలిపారు. నూతన అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన స్వర్గధామం పరిసర ప్రాంతాలను పూలమొక్కలతో అందంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవులకు సంబంధించిన దహన సంస్కారాలకు సంబంధించి వారి పద్ధతుల్లో చేసుకునేందుకు అనువుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ ఏసిపి శ్రీధర్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ సంగ్రామయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన

**బిజెపి నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు**



సంగ్రామ యాత్రలో పాల్గొన్న రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 4, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర బిజెపి ఆధ్యక్షులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చేపట్టిన 5వ విడుత ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని కూకట్‌పల్లికి చెందిన బిజెపి నాయకులు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు అడ్వైజరీ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. బండి సంజయ్ చేపట్టిన 5వ విడుత ప్రజా సంగ్రామయాత్ర నిర్మల్ పట్టణంలో జరగగా పాదయాత్రలో బండ సంజయ్‌తో కలిసి రాజేశ్వరరావు ఆదివారం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రధానంగా నిర్వహిస్తున్న ఈ పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిజెపి శ్రేణులు సైతం రెట్టింపు ఉత్సాహంతో ఈ పాదయాత్రలో పాల్గొనడం విశేషమని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్ పాలనలో విసిగి వేసారిన జనం మార్పును ఆశిస్తున్నారని ఆ మార్పు కేవలం బిజెపితోనే సాధ్యమని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచిన టిఆర్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, మునుగోడును దత్తత తీసుకున్న కెటిఆర్ నియోజవకర్గ ప్రజలను పట్టించుకున్న పాపానపోలేదని ఆరోపించారు. ఎన్నికలు ంటేనే ప్రజలు గుర్తుకొస్తారని కెసిఆర్ ప్రభుత్వాన్ని వడ్డేపల్లి దుయ్యబట్టారు. రాబోయే కాలంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

**అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలి**

హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని బిజెపి నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఏవిబిపురంలో స్థానిక నాయకులు వాసు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పడిపూజ చేస్తే అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## 6న రవీంద్రభారతిలో శతాబ్ది గాయకుడు ఘంటశాల శత జయంతి

సైఫాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ-సిల్‌వెల్ కార్పోరేషన్, అభ్యుదయ కళా సేవా సమితి-శృతిలయ ఆర్ట్స్ అకాడమి సంయుక్త ఆధ్వర్యం లో ఈ నెల 6వ తేదీన మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి పది గంటల వరకు రవీంద్రభారతిలో శతాబ్దిగా యకు డు ఘంటశాల శత జయంతి వేడుకలను పురస్కరించు కుని 'సీల్‌వెల్ సినీ సుస్వరాలు-27' జరుగుతాయని నవరస గాయని ఆమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొంటారని, అలాగే గౌరవ అతిథులుగా శాసన మండలి మాజీ స్పీకర్ ఎస్.మధుసూదనాచారి, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ తదితరులు పాల్గొం టారని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్బంగా ప్రముఖ గాయకులు శశికళాస్వామి, వి.కె.దుర్గా, కె.రామాచారి, పి.సుభాష్, బి.శ్రీనివాస్, రాజన్‌పాల్గుల కు ఘంటశాల గౌరవ సత్కారాలు అందజేస్తామన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు విద్యార్థులకు ఎంతో అవసరం : సిఐ పురుషోత్తం

కంటోన్మెంట్, డిసెంబర్ 4 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలపై ట్రాఫిక్ నియమ నిబంధనలు విద్యార్థులు తప్పని సరిగా తెలుసుకోవాలని తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం తెలిపారు. బోయిన్‌పల్లిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ట్రిఫిక్‌పై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పని సరిగా పాటించాలన్నారు. అతి వేగంగా డ్రైవింగ్ చేస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. డ్రైవింగ్ చేసేసే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్లు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ జాన్సీరాణి, జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి : యోగానంద్

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 4, ప్రభాతవార్త : జీవై ఫౌండేషన్ ఆధ్వర్యంల ఓ ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ సహకారంతో నేడు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు వివేకానందనగర్ ఆర్పికాలనీలోని ఎల్లమ్మ దేవాలయం దగ్గర జరిగే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఫౌండేషన్ ఫౌండర్ ట్రస్టీ గజ్జల యోగానంద్ పిలుపునిచ్చారు. ఈ వైద్య శిబిరం నందు బిపి,షుగర్, ఎస్‌పిఓ2 పల్స్, జనరల్ ఫిజీషియన్ కంటి పరీక్షలు, సంబంధిత సమస్యలకు ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్స్ నిపుణులైన అనుభవం గల స్పెలిస్ట్ డాక్టర్ల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో రక్తంలో ుగరు, బిపి, గుండెకు సంబంధించిన ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య శిబిరం నందే గుండె వ్యాధులను నిర్ధారించడం జరుగుతుందన్నారు. పరీక్షలను ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరం నందు పేదలకు ఏదైన వైద్యం కానీ తక్షణ వైద్య సహాయం అవసరమైన వారికి అందిస్తామని ఆయన అన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తా



2వ వార్డు హాకీ స్టేడియం సమీపంలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 4 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెల కొన్న సమస్యలను దశాల వారిగా పరిష్కరిస్తున్నామని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. ఆదివారం 2వ వార్డులోని హాకీ స్టేడియం సమీపంలో లక్షలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సీసీరోడ్డు నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.కె. మాట్లా డుతూ కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సవతి ప్రేమ చూపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బోర్డు అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సరిపడే విధంగా మంచినీరు కూడా అందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి వార్డు అధ్యక్షుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

**కార్పొరేటర్ బొక్క**



జెండా ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి

మలక్‌పేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త: డివిజన్లో పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ముసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి కోరారు. ఉషారాంబాగ్ డివిజన్ బిజెపి వర్కింగ్‌ప్రెసిడెంట్ కొప్పుల దినేష్ ఆధ్వర్యంలో డివిజన్ బిజెపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఓటరు నమోదు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి కొడి మహేందర్, నవీన్‌రెడ్డి, సందడి సురేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, కొంగర ప్రవీణ్, రాము యాదవ్, సంపత్, యాదగిరి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వాసవి కన్యాకా పరమేశ్వరి ప్రతిష్ట మహోత్సవం

ఎల్.బి.నగర్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:ఆర్కేపురం డివిజన్ పరిధిలోని వాసవికాలనీలోని ఆధ్యాత్మిక కేంద్రంలో ఆదివారం కన్యకాపరమేశ్వరీ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా గోపూజ, గణపతిపూజ, పుణ్యాహవాచనం, మండప దేవతపూజ, మూలమంత్ర హోమములు, అనుష్టానములు, ధాన్యాధివాసము, పుష్ప శయ్యాదివాసములు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా దంపతులు, కాలనీ ప్రధానకార్యదర్శి అయిత అంజయ్యగుప్తా దంపతులు, కాలనీవాసులు చిలుక మధురఉపేందర్‌రెడ్డి దంపతులు, శ్రీనివాస్‌గుప్తా, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలు

ఎల్.బి.నగర్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్లో ఆదివారం గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అక్బర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మతాలకు అతీతంగా వేడుకలు జరుపుకోవాలని అన్నారు. హిందు, ముస్లీంలు సోదర భావంతో మత సామరస్యానికి ప్రతీకగా గ్యార్మీ షరీఫ్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్‌యాదవ్, సలావుద్దీన్, సోహెల్, తాజుద్దీన్, శ్రీకాంత్‌రెడ్డి, బొడ్డుపల్లీ మహిందర్, విప్లవరెడ్డి, జంహాగిర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారు ఓటు నమోదు చేసుకోవాలి

ఎల్.బి.నగర్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:18 సంవత్సరాల ఉన్న ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని చైతన్యపురి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోటా మహేష్‌యాదవ్ కోరారు. చైతన్యపురి డివిజన్ రఘునాథ మోడల్ స్కూల్ వద్ద ఆదివారం ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఒక్కరు పేరు నమోదు చేయించుకోవాలని, జాబితాలో రావలసిన సవరణలు చేసుకోవచ్చన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుతాం

మలక్‌పేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త:విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ ఆర్.రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. దిల్‌శుక్‌నగర్ ప్రగతిడిగ్రీ కళాశాలలో ప్రగతి డిగ్రీ కళాశాలర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలో ఆహుతులను అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ పి.రామ్‌రెడ్డి, ఎం.సీతారాంరెడ్డి, పి.చిన్నారెడ్డి, ప్రిన్సిపాల్ జయచంద్ర పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రజా స్వామ్య పరిరక్షణకు పునాది : ఎమ్మెల్యే సాయన్న



పికెట్ గాంధియాన్ స్కూల్‌లో ఓటర్ నమోదు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సాయన్న తదితరులు

కంటోన్మెంట్,డిసెంబర్ 4 ప్రభాతవార్త: ఓటు హక్కు అనేది ప్రజా స్వామ్య పరిరక్షణకు పునాదిలాంటిదని, ఓటు హక్కు ఎంతో విలువైందని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. ఆదివారం 5వ వార్డులోని పికెట్‌లక్ష్మి నగర్ గాంధియాన్ స్కూల్‌లో నిర్వహించిన ఓటర్ నమోదు ప్రక్రియను ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పనస సంతోష్, వినోద్ కుమార్, శేఖర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు అంబేద్కర్ స్మారకోపన్యాసం

సైఫాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త: రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 6వ తేదీ సాయంత్రం నాంపల్లిలోని తెలుగు విశ్వ విద్యా లయంలో ఉన్నత విద్య: సమానత, సమ్మిళితం-సవాళ్ళు అనే అంశంపై అంబేద్కర్ స్మారకోపన్యాసం-37ది ఉంటుందని అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ తెలిపింవి, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి ఉపన్యాసం చేస్తారని ట్రస్ట్ ఛైర్మన్ ప్రొఫెసర్ కె.లింగయ్య, ప్రధాన కార్యదర్శి గనుమల జ్ఞానేశ్వర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేద్కరిస్టులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు

## హిమాయత్‌నగర్‌లో పాదయాత్ర నిర్వహించిన కేంద్ర మంత్రి



గౌడ హాస్టల్‌లో విద్యార్థులతో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

సైఫాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త: కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి హిమాయత్‌నగర్ డివిజన్‌లో పాద యాత్ర నిర్వహించారు. డివిజన్‌లోని వివిధ బస్తీల్లో విస్తృతంగా మూడు గంటల పాటు పాదయాత్ర కోనసాగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గౌడ విద్యార్థి వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్బంగా మంత్రి విద్యార్థులతో వివిధ విషయాలపై చర్చించడం జరిగింది. అనంతరం గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను మంత్రికి వివరించారు. విద్యార్థులకు హాస్టల్ సరిపోవడం లేదని ఉప్పల్‌లో కొత్త హాస్టల్ భవనాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ పాదయాత్రలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి, హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మీరామన్‌గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకుడు రామన్‌గౌడ్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొనాలి



పరిశీలిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

చిక్కడపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని అభ్యుదయ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ ఆదివారం పరిశీలించారు. ఓటరు నమోదుకు సంబంధించి తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికి తగిన విధంగా సహకరిస్తూ పేరు చిరునామాలను సరిచేసుకునే అంశంపై అవగాహన కల్పించాలని కోరారు. 'ఆధార్ లింక్' జతచేయాలని తెలిపారు. డిసెంబరు 8వ తేదీ వరకు ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నగర నాయకుడు ఎ.వినయ్‌కుమార్, నేతలు సాయి కుమార్, ఆనంద్‌రావు, ప్రశాంత్, బూత్‌లెవెల్ అధికారి మహేష్, రవీందర్, ఎస్ఎఫ్ఎ గోపాలకృష్ణ, సిబ్బంది మతిన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఎన్నికలు

**అధ్యక్షుడిగా నామినేషన్ వేసిన రమేశ్‌రెడ్డి**

చిక్కడపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్ష స్థానానికి స్థానికుడు రమేశ్‌రెడ్డి నామినేషన్ దాఖలుచేశారు. తన నామినేషన్ పత్రాలను ముఖ్య ఎన్నికల అధికారి, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వరాలమోహన్‌రావుకు అందించారు. ఈ ఎన్నికలకు సహాయ ఎన్నికల అధికారులుగా నందకిషోర్, రవికుమార్, సునీల్‌కుమార్ వ్యవహరిస్తారు. నామినేషన్‌లు 6వతేదీ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, నామినేషన్ పత్రాల పరిశీలన 7వ తేదీ ఉదయం 11గంటలకు జరుగుతుందని, నామినేషన్‌ల ఉపసంహారణ 8వతేదీ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు గడువు ఉంటుందని, తుది నామినేషన్‌ల జాబితా 8వ తేదీ ప్రకటిస్తారు. 18న పార్కులో ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు ఎన్నికల పోలింగ్ ఉంటుందని, అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటుందని ఎన్నికల అధికారి మోహన్‌రావు వివరించారు.

## అయ్యప్ప శరణుఘోషతో మారుమ్రోగిన బాగ్‌లింగంపల్లి

**హాజరైన ఎంపి లక్ష్మణ్, మాజీ ఎంపి అంజన్‌కుమార్ ఇతర ప్రముఖులు**



పూజా కార్యక్రమంలో పాల్గొన్న అంజన్‌కుమార్‌యాదవ్

చిక్కడపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త: అయ్యప్ప శరణుఘోషతో బాగ్‌లింగంపల్లి ప్రాంతం మారుమ్రోగింది. బాగ్‌లింగంపల్లిలోని అచ్చయ్యనగర్ ప్రాంతంలో కన్నెస్వామి కె.పవన్‌కుమార్ ఆధ్వర్యంలో గురుస్వాములు సాత్విక్‌శర్మ ఆధ్వర్యంలో శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామివారి మహాపడిపూజా కార్యక్రమం కంబాలగోకుల్ గురుస్వామి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం జరిగింది. అయ్యాస్వామి మహా పడి పూజా మహోత్సవం నేత్రపర్వంగా సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప భజన కార్యక్రమం అందరిని ఆధ్యాత్మికసాగరంలో తేలియాడించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, పూర్వ లోకసభ సభ్యుడు, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్ కుమార్‌యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నేత శ్యామ్‌యాదవ్,టిఆర్ఎస్ రాష్ట్ర నేత ఎంఎన్.శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కె.అంజియాదవ్, జి.భరత్‌గౌడ్, కాసాని ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నాల చందర్‌ను కలిసిన నేతలు



చందర్‌ను పుష్పగుచ్ఛంతో సత్కరిస్తున్న దృశ్యం

హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త: బాగ్ అంబర్‌పేట్ డివిజన్ మాజీ టిఆర్ఎస్ జనరల్ సెక్రటరీ పొన్నాల చందర్‌ను ఆదివారం పలువురు టిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు కలిశారు.ఆయన జన్మదినం సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అరవిందకుమార్, బి.సైదులు, వీరబాబు, బాలరాజు, కనకయ్య, లీలావతి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మహా పడిపూజ



ప్రత్యేకపూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ దేవర కరుణాకర్

మెహిదీపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త : అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని గుడిమల్కాపూర్ తాళ్ళగడ్డ హనుమాన్ దేవాలయంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహాపడిపూజలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వెంకటరమణ గురుస్వామి, ఎన్.దుర్గాదాస్, ఎన్. సాయి కిరణ్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించడంతో పాటు మల్లేష్‌బాబు ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించడంతో దేవాలయ పరిసర ప్రాంతాలన్ని అయ్యప్ప నామస్మరణలో మారుమ్రోగాయి. ప్రత్యేక పూజల్లో స్థానిక కార్పొరేటర్ దేవర కరుణాకర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో నాయకులు రాధాకిషన్, శ్రీకాంత్‌సాగర్, పవన్, స్వామి, అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## సిఖ్ విలేజ్‌లో ఘనంగా గార్వీ ఉత్సవాలు



సిఖ్ విలేజ్‌లో గార్వి వేడుకల్లో ప్రార్ధనలు చేస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్,డిసెంబర్ 4 ప్రభాతవార్త: ముస్లింలు జరుపుకునే రంజాన్, బక్రీద్, ఉమిలాద్ ఉన్ నబీ పండుగల తరువాత జరుపుకునే గార్వి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం అభినందనీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. ఆదివారం 6వ వార్డు సిఖ్ విలేజ్‌లో నిర్వహించిన గార్వి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీగణేష్ పౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ ఎన్.శ్రీగణేష్, నాయకులు రాజు సింగ్, అన్వర్, షకీబ్, అగ్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల సమస్యల కోసం అన్ని విధాల కృషి



నూతనంగా ఎన్నికైన మధురానగర్ ఆర్యవైశ్య సంఘం కమిటి

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 4, ప్రభాతవార్త : ఆర్యవైశ్యుల సమస్యల కోసం అన్ని విధాల కృషిచేయడం జరుగుతుందని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎన్‌వి రమణ అన్నారు. ఆదివారం వెంగళరావునగర్ మధురానగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నూతన కమిటిని ఎన్నుకున్నారు. చీఫ్ అడ్వైజర్‌గా ఉప్పలయ్య, అధ్యక్షులుగా రమణ ఎన్‌వి, ప్రధానకార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, కోశాదికారిగా పి ప్రకాష్, జాయింట్ కోశాదికారిగా జివికృష్ణ, ఆర్గనైజింగ్‌కమిటి సభ్యులుగా శ్రీనాథ్, సతీష్, రఘుప్రసాద్, పద్మ, ఉమాదేవి తదితరులను ఎన్నుకున్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

### ఠాకూర్ రంజిత్ సింగ్



చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ఎన్.మల్లారెడ్డిని కలిసిన చార్మినార్ బిజెపి నాయకులు

చార్మినార్,డిసెంబరు 4 ప్రభాతవార్త : బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ స్టేట్ బిజెపి కార్యవర్గ సభ్యులు ఠాకూర్ రంజిత్ సింగ్ అన్నారు. చార్మినార్ నియోజకవర్గం పురానాపూల్‌కు చెందిన తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ఠాకూర్ రంజిత్ సింగ్ ఆధ్వర్యం లో బిజెపి నాయకులు చేవేళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ఎన్.మల్లారెడ్డిని కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రంజిత్‌సింగ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం హయాంలోనే దేశం అన్ని రంగాల లోను అభివృద్ధి సాధించిందని తెలిపారు. బిజెపి నాయకులు దువ్వా శ్రీ కాంత్, నితీష్, నర్సింగరావు, విశాల్ రోపియాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాతబస్తీ అభివృద్ధి కోసం పాటు పడుతున్న ఎంఐఎం : ఎంపి అసదుద్దీన్ ఓవైసీ



యాకుత్‌పుర నియోజకవర్గంలోని డబీర్‌పురలో సీవరేజ్ లైన్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి అసదుద్దీన్ ఓవైసీ

యాకుత్‌పుర,డిసెంబరు 4 ప్రభాతవార్త : ఎంఐఎం అధ్యక్షులు,హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ ఆదివారం యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో సుడి గాలిలా పర్యటించారు. ఎంపి అసదుద్దీన్ ఓవైసీకి నియోజకవర్గానికి చెందిన ఎంఐఎం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. యాకుత్‌పుర నియోజకవర్గంలోని డబీర్‌పుర బీబీకాఆలావాతో పాటు పలు ప్రాంతాలలో ఆయన దాదాపు 28 కోట్ల రూపాయల విలువ గల 'సీవరేజ్'తో పాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఎంఐఎం ప్రధాన కార్యదర్శి, యాకుత్‌పుర నియోజకవర్గం శాసన సభ్యులు సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రి, యాకుత్‌పుర నియోజకవర్గం ఎంఐఎం యూత్ ఐకాన్ ఇంఛార్జి యాసర్,అరాఫత్,పలు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే క్రైస్తవ భవనానికి స్థలం కేటాయించాలి

### డానియేల్ డిమాండ్

సైఫాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే తక్షణమే క్రిస్టియన్ భవన్‌కు స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది క్రైస్తవులు ఆదివారం గోల్కొండ చౌరస్తాలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ది నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ ఇండియన్ క్రిస్టియన్స్ (ఎన్‌సిఐసి) ఆధ్వర్యంలో జరిగిన ఈ రాస్తారోకోలో ఆనేక మంది క్రైస్తవులు పాల్గొని పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో కొద్ది సేపు ట్రాఫీక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా ఎన్‌సిఐసి జాతీయ అధ్యక్షుడు సిఎ డానియేల్ అడమ్స్ మాట్లాడుతూ కెసిఆర్ ఆదిగో, ఇదిగో క్రైస్తవ భవన్ అని మాయమాటలు చెప్పి క్రైస్తవులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. 2014లో అధికారంలోకి వచ్చిన కెసిఆర్ రెండు ఎకరాల భూమి కేటాయించి పది, 12 కోట్లతో క్రిస్టియన్ భవన్ నిర్మిస్తామని మహేంద్రహిల్స్‌లో లిటిగేషన్‌లో ఉన్న స్థలాన్ని కేటాయించారని, ఆతరువాత యాప్రాల్‌లోని బాలాజీనగర్‌లో తిరిగి లిటిగేషన్ ల్యాండ్‌ను కేటాయించారని, మళ్ళి కోకాపేటలో కేటాయిస్తామని పుకార్లు లేపారని, ఇప్పుడు డిసెంబరు మాసం రావడంతో తిరిగి క్రైస్తవ భవనానికి స్థలం కేటాయిస్తామని మరోక సారి




గోల్కొండ చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న క్రైస్తవులు

క్రైస్తవులను మోసం చేస్తున్నారని ఆయన నిశితంగా విమర్శించారు. క్రిస్టియన్ ఎమ్మెల్సీగా చెప్పుకుంటున్న డి.రాజేశ్వర్‌రావు క్రైస్తవులకు శాపంగా మారారని ఒక్క చిన్న పనికూడా చేయలేని రాజేశ్వర్‌రావు తక్షణమే ఎంఎల్‌సి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కెసిఆర్‌కు క్రైస్తవుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఈ క్రిస్టమస్‌లోపే స్థలం కేటాయించాలని డానియేల్ డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 4, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని దయార్‌గూడలో స్థానికంగా ఉండే డా.బి.ఆర్. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన



అంబేద్కర్‌కు నివాళ్లు అర్పిస్తున్న బిజెపి శ్రేణులు

కమాన్‌ను కూకట్‌పల్లి బిజెపి నాయకులు సందర్శించారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుల హారీష్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి నాయకులు ఆద్వానీ సూర్యారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, కూకట్‌పల్లి డివిజన్ బిజెపి నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రెండేండ్లలో అనేక అభివృద్ధి పనులు



బేగంబజార్, డిసెంబర్ 4ప్రభాతవార్త: రెండు సంవత్సరాల పదవి కాలంలో జాంబాగ్ డివి జన్ పరిధిలో అనేక అభివృద్ధి పనులను చేపట్టినట్లు డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ పేర్కొ న్నారు. ఆదివారం గౌలిగూడ సిబిఎస్ సమీపంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్‌ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పిల్లిరాజేష్, నర్సింహ్మాగౌడ్, రామకృష్ణ కట్టప్ప, రఘుకాంబ్లే, సందీప్,రేణుక,శ్వేత,కల్పన, సంజయ్ వాడేకర్,రవి,బాలాజీ,సాగర్ పాల్గొన్నారు.

## ఎంతోమంది కార్యకర్తలు బిజెపి వైపు ఆకర్షితులవుతున్నారు

బేగంపేట డిసెంబరు 4,ప్రభాతవార్త : సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాకు అధ్యక్షుని పదవికి సభ్యత్వానికి రాజీనామా సమర్పించిన షేక్ గౌస్ భారతీయ జనతా పార్టీలో చేరారు.మాజీ ఎన్‌డిఎమ్ఏ ఉపాధ్యక్షులు మర్రి శశిధరరెడ్డి కుటుంబానికి అత్యంత సన్నిహితునిగా ఉన్న షేక్ గౌస్ మర్రి భాజపాలో చేరడంతో ఆయన వెంటే తాను కాంగ్రెస్ పార్టీకి రాజీ నామా చేసి భాజపాలో చేరారు.మర్రి శశిధరరెడ్డి సమక్షంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి షేక్ గౌస్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా షేక్ గౌస్ మాట్లాడుతూ తనకు రాజకీయ భిక్ష పెట్టింది.మర్రి కుటుంబం అని ఆ కుటుంబంతో తనకు ఎనలేని అనుబంధం ఉందని, మర్రి పయనం ఎటువైపు ఉంటే తాను కూడా అటువైపే ఉంటానన్నారు. సనత్‌నగర్ నియోజక వర్గంలో మర్రి శశిధరరెడ్డి ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో ఎంతో అభివృద్ధి చేసారని అన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో తాను మర్రి వెంటే ఉంటానని ఆయన తెలిపారు.నియోజకవర్గానికి చెందిన ఎంతో మంది కార్యకర్తలు భాజపా



షేక్ గౌస్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

వైపు ఆకర్షితులవుతున్నారని, వారందరినీ భాజపాలో చేర్పించి భాజపాను మరింత బలోపేతం చేస్తామని గౌస్ తెలియజేసారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి,రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్,మర్రి శశిధరరెడ్డి,కొండా విశ్వేశ్వరరెడ్డిలకు గౌస్ కృతజ్ఞతలు తెలియజేసారు.

## మద్యం మత్తులో డ్రైవింగ్ చేసిన యువకుడు.. నలుగురికి గాయాలు

తార్నాక, డిసెంబర్ 4 ప్రభాతవార్త: మద్యం మత్తులో ఓ యువకుడు కారు నడిపి భీభత్సం సృష్టించాడు.ఆటోకు, ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ఆటోలో వెళ్లుతున్నవారు గాయాలకూ గురికాగా ద్విచక్ర వాహణదారుడికి గాయాలకు గురయ్యాడు. ఈ సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకొంది. ఇన్స్‌పెక్టర్ ఎల్. రమేష్ నాయక్ కథనం ప్రకారం. హబ్సిగూడలో ఫుడ్ పాయింట్ నిర్వహిస్తున్న మౌర్య(27) తన స్నేహితులతో కలిసి శనివారం అర్ధరాత్రి నుంచి ఉదయం వరకు ఫుల్‌గా మద్యం సేవించాడు. మద్యం మత్తులో ఉన్న అతను తన కారులో ఉదయం 8 గంటల ప్రాంతంలో తార్నాక నుంచి హబ్సిగూడ వైపు వెళ్లుతుండగా ఆటోను ఢీకొట్టాడు. అందులో ఉన్న వారసిగూడకు చెందిన డ్రైవర్ మల్లికార్జున్, గుంటూరుకు చెందిన హారిష్, శ్రీనివాస్, నేనాశ్రీలు కిందపడిపోయారు. వీరికి గాయాలయ్యాయి. మల్లికార్జున్‌కు తీవ్రంగా గాయాలయ్యాయి. అంతటితో ఆగని కారు మరో హోండా ఆక్టివకు డీకొట్టాడు. అతనికి కూడా గాయాలయ్యాయి. దీంతో ఆగ్రహానికి గురైన స్థానికులు మద్యం మత్తులో ఉన్న కారు నడిపిన మౌర్యను చితకబాదారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయాలకు గురైన వారిని గాంధీకి తరలించారు. ఈ ప్రమాదంలో ఆటో, ద్విచక్రవాహనం, కారు నుజ్జునుజ్జు అయ్యాయి. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

## ఎస్సీ వర్గీకరణలో ఉపకులాలకు సమాన వాటా కోసం ఛలో ఢిల్లీ

### కేంద్ర మంత్రులను, ఎస్సీ, ఎస్టీ కమిషన్‌చైర్మన్‌ను కలుస్తాం

చిక్కడపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణలో ఉపకులాలకు సమాన వాటా డిమాండ్ చేస్తూ ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో డిసెంబరు 12న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు సమితి రాష్ట్ర అధ్యక్షుడు బైరి వెంకటేశం మోచి వివరించారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి సమావేశం అధ్యక్షుడు బైరి వేంకటేశం మోచి అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగాజరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నె రామారావు, నరహరి, ఆర్. పెంటయ్య, దివాకర్, మాదాసి కురువ ప్రతినిధులు జయరాములు, పి.మల్లేష్, తిమ్మప్ప, బిండ్ల వర్గం ఎం.సుధాకర్, డి.దివాకర్, దొంబార వర్గం నుంచి మాంగ్ నుంచి జి.తులసీదాస్, డక్కలి వర్గం నుంచి కర్నె రంగయ్య, ఆదిమల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక ఉపాధిపరంగా అన్నిరంగాల్లో అన్యాయానికి గురవుతున్న ఎస్సీ ఉపకులాలకు న్యాయమైన వాటా దక్కాలంటే ప్రత్యేకకమిషన్ ఏర్పాటు చేసి ఉపకులాల స్థితిగతులపై సమగ్రవిచారణ జరిపి ఎస్సీవర్గీకరణ చేపట్టి ఎస్సీ ఉపకులాలను 'ఏ' వర్గంలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఎస్సీవర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టులోకేసు నడుస్తున్నందున అన్యాయానికి గురవుతున్న ఉపకులాలకు న్యాయం చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నామని, సమస్య పరిష్కారానికి మద్దతును కూడగట్టేందుకు జాతీయ ఎస్సీ,ఎస్టీ కమిషన్‌ను, కేంద్ర మంత్రులను కలుస్తామన్నారు. ఎస్సీ ఉపకులాలకు రూ.2వేల కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నా వాటిని పట్టించుకోకుండా 'దళితబంధు' పథకాన్ని రాష్ట్రప్రభుత్వం తీసుకొస్తే ఇందులో కూడా దళితులలో అత్యంత వెనుకబడిన ఎస్సీ ఉపకులాలకు చెందిన వారికి ఎక్కడ లబ్దిజరగడం లేదని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత కూడా ఎస్సీ 57 ఉపకులాలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, ఉపాధిపరంగా ఎలాంటటి లబ్ది జరగలేదని, కనీసం కుల ధృవీకరణ పత్రాలను పొందడంలో కూడా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## పిల్లలు మట్టిలో మాణిక్యం..

## వారిని తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది

### హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణి




కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ నిట్ ప్రొఫెసర్ రవి కుమార్,జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణి తదితరులు

చార్మినార్, డిసెంబరు 4 ప్రభాతవార్త : పిల్లలు మట్టిలో మాణిక్యం లాంటి వారని అన్ని విధాల వారిని తీర్చి దిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణి అన్నారు.హైదరాబాద్ పాతబస్తీ ఇంజన్‌బౌలిలోని ప్రొగ్రాస్ హైస్కూల్‌లో ఆదివారం జరిగిన జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ సైన్సు,గణితం,ఎన్విరాన్‌మెంట్ 50వ జిల్లా స్థాయి (22-23) ఎగ్జిబిషన్‌న్ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌లో సైన్సు నమూనాలు తక్కువగా ఉన్నప్పటికి జంట నగరాలలోని పలు పాఠశాలకు చెందిన విద్యార్ధినీ విద్యార్ధులు ఎంతో కష్టపడి రూపొందించిన వివిధ రకాల సైన్సు నమూనాలు చాలా అద్బుతంగా ఉన్నాయని తెలిపారు.విద్యార్ధులు భయ పడకుండ ఎంతో ఉత్సాహంతో సైన్సు,గణితం,ఎన్విరాన్‌మెంట్ ఎగ్జిబిట్స్ గురించి విపులంగా వివరించినం దుకు అభినందిస్తున్నానని ఆమె తెలియజేశారు. కరోనా అనంతరం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయటానికి సహకరించిన అందరికి జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణి ధన్యవాదాలు తెలిపారు.వరంగల్ నిట్ ప్రొఫెసర్ పులి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్ధులకు పట్టుదల ఉంటే దేనినైనా సాధించగలరని,చదవుతో పాటు అన్ని రంగాలలోను విద్యార్ధులు చురుకుగా పాల్గొనాలని కోరారు.రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక్ రాష్ట్ర స్థాయి సైన్సు ప్రదర్శనకు ఎంపికైన పాఠశాలల విద్యార్ధులకు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ డాక్టర్. రఘునందన్,ప్రొఫెసర్ కె.శైలజ,చార్మినార్, మండ్లగూడ, ముషీరాబాద్ జోన్‌ల ఉప విద్యాశాఖాధికారులు నెహ్రూ బాబు, సయ్యద్ ఖాజా ముక్రం,చిరంజీవి,హైదరాబాద్ జిల్లా సైన్సు అధికారి సి.ధర్మేంద్రరావు,ది ప్రొ గ్రెస్ హైస్కూల్ ఎడ్యుకేషనల్ సోసైటీ డైరెక్టర్లు మీర్జా అహ్మద్ అలీ బేగ్,సయ్యద్ ముస్తాఫా అలీ బేగ్‌లతో పాటు కరస్పాండెంట్‌లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి నామస్మరణలతో మోర్మోగిన లాలాపేట్ యాదవ బస్తీ

తార్నాక, డిసెంబర్ 4 ప్రభాతవార్త: గురుస్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారి గణేష్ యాదవ్ లాలాపేట్ యాదవ బస్తీలో నిర్వహించిన అయ్యప్ప స్వామి18వ మహా పడిపూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. వందలాది మంది అయ్యప్ప స్వాములు, భక్తులు, స్థానిక ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో పూజలు చేసి స్వామి భజనలో పాల్గొన్నారు. భజన



అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న స్వాములు

బృందాలచే అయ్యప్ప స్వామి భజనలతో ఈ ప్రాంతం ఆధ్యాత్మికంగా మారింది. ఈ కార్యక్రమంలో రాంపల్లి మల్లేష్ యాదవ్ గురుస్వామి, మల్లికార్జున్ గురుస్వామి, సందీప్, వంజరి వెంకటేష్, హరినాథ్, కాశరమేష్, ఎల్‌ఎల్‌బీ శ్రీనివాస్, రామేశ్వర్ గురుస్వామి, శ్రీరాములు సాగర్, విమల్ యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యం తగదు

### బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజు

ధర్నాచౌక్, డిసెంబర్ 4, ప్రభాత వార్త: రేపటి భవిష్యత్‌ను నిర్ణయించే ఓటరు నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యం తగదని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గసభ్యులు పూసరాజు అన్నారు. రేపటి భవిష్యత్తుకు ఒక్క అడుగు అనే కరపత్రాలను ముషీరాబాద్ బీజేపీ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పూసరాజు తదితరులు

కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూస రాజు మాట్లాడుతూ ఓటరు నమోదు ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటరు నమోదు వెబ్‌సైట్ నిత్యం సర్వర్ డౌన్ రావటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఓటరు నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మొబైల్ వాహనాల ద్వారా ప్రచారం నిర్వహించాలని, ఫామ్ 6 కొరత లేకుండా చూడాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నగర అధ్యక్షులు మద్దూరి శివాజీ, భోలక్‌పూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఆర్.రవికుమార్, నగర కార్యవర్గ సభ్యులు వంశీకృష్ణ పాల్గొన్నారు.

## మల్లాపూర్ మల్లికార్జున్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడి ఎన్నిక

నాచారం, డిసెంబర్ 4 ప్రభాత వార్త: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడుగా జిహెచ్‌ఎంసీ ఉద్యోగి ఎస్వీ నందును ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన అధ్యక్షుడి ఎన్నికలో పరమేశ్వర్‌రెడ్డిపై నందు విజయం సాధించారు. దీంతో నూతన అధ్యక్షుడిని కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నందు



నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న కాలనీ వాసులు

మాట్లాడుతూ కాలనీ ప్రజల సహకారంతో సమిష్టిగా కృషి చేస్తూ కాలనీ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని హామినిచ్చారు. తనపై నమ్మకం ఉంచి తనకు ఓట్లు వేసి గెలిపించిన కాలనీ వారికి కృతజ్ఞతలు చెప్పారు. కాలనీ అభివృద్ధియే లక్ష్యంగా ముందుకెళ్లుతానని వారికి హామినిచ్చారు.

## 317జీవో రద్దు చేయాలని ప్రగతిభన్ ముట్టడికి యత్నం

హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త: 317జీవో వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులు నరపగతిభన్‌ముట్టడికి యత్నించారు. ఈజివోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం వివిధ ప్రాంతాలను నుంచి వచ్చిన



ప్రగతిభవన్ సమీపంలో ధర్నాకు దిగిన ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులు ముట్టడికి యత్నింగా వారిని అడ్డుకుని గోషామహల్, పంజాగుట్ట పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈజివో వల్ల ఎంతోమంది మనోవేదను గురై ఆత్మబలిదానాలు చేసుకున్నారని, మేమంతా కూడా మాస్థానికతను శాశ్వతంగా కోల్పోవాల్సి రావడం వల్ల నరకయాతనకు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నామన్నారు. కావున ఈజీవోను వెంటనే రద్దు చేసి తమను స్థానిక జిల్లాలకు పంపిచాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమం తీవ్రతరం చేసి ఏరకంగానైతే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామో అదేవిధంగా స్థానికతను సాధించుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో వెంటనే రూ.5వేల కోట్లతో 'ఉద్యమకారుల సంక్షేమ బోర్డు'ను సిఎం కెసిఆర్ వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశం తీర్మానించింది. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన ఈ సమావేశంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ళ సురేందర్‌రెడ్డి,




ప్రసంగిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్

ఉపాధ్యక్షుడు వీరస్వామి, కోశాధికారి జంగా సుదర్శన్, కోఆర్డినేటర్ రాంబాబు, గౌరవ చైర్మన్ నర్సయ్యతో వివిధ జిల్లాల చైర్మన్‌లు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మాణాలను ఆమోదించారు. 2023 మార్చి నెలలో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వేలాది మంది ఉద్యమకారులతో నిర్వహించాలని, దళితబంధు, డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళు, సంక్షేమ పథకాలలో 20శాతం వాటా కేటాయించాలని, నామినేటెడ్ పదవులలో ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి నెల రూ.25వేల ఫించన్ ఇవ్వాలఎని, పొరుగు రాష్ట్రమైన ఝార్ఖండ్ రాష్ట్రంలో అమలు జరుగుతున్న విధంగా అమలు చేయాలని, ఉచిత బస్సు, ఆరోగ్యకార్డులు, రైల్వే పాస్‌లు కల్పించాలని, తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో ఉద్యమకారఉల సదస్సులను నిర్వహించాలని తీర్మానించారు.

## యువతీ, యువకులు ఓటరు నమోదు చేసుకోవాలి

పురానాపూల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త: 18సంవత్సరాలైన నిండి యువతి,యువకులు ఓటర్ నమోదు చేసుకోవాలని పురానాపూల్ డివిజన్ కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహన్ కోరారు. డివిజన్ పరిధిలో చేపడుతున్న ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 3,4 తేదిల్లో జరిగే ప్రత్యేక ఓటర్ నమోదును సద్వినియోగం చేసుకోవాలన్నారు. బూత్‌స్థాయిలో (బిఎల్వోలు) అధికారులు అందుబాటులో ఉండి నమోదు ప్రక్రియను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మజ్లీస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహన్

## ఆరు భాషాల్లో పాటలు పాడి.. ఘంటసాల విగ్రహానికి నివాళులు

సైఫాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త: ప్రముఖ గాయకుడు ఘంటశాల శత జయంతిని పురస్కరించుకుని ఆదివారం రవీంద్రభారతి ప్రాంగణలోని ఘంటశాల విగ్రహం ఎదుట ప్రముఖ రచయిత, గాయకుడు, హైకోర్టు న్యాయవాది డా.నటరాజన్ కె.గణపతి ఆరు భాషల్లో పాటలు పాడి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తాను మూడు దశాబ్ధాలుగా ఆ ఆమరగాయకుడు ఘంటశాల పాటలను పాడుతున్నానని చెప్పారు. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, ఆంగ్లం, కన్నడ భాషల్లో ఘంటశాల పాటలను పాడి తృప్తిని పొందుతున్నానని తెలిపారు, పాటలకే తన జీవితాన్ని అంకితం చేశానని చెప్పారు.

## పాలమూర్ సభలో కొడంగల్‌కు కేసీఆర్ వరాల జల్లు

**-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**



సిఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్, డిసెంబర్4, ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గానికి పాలమూర్ సభలో ముఖ్యమంత్రి కేసి ఆర్ వరాల జల్లు కురిపిండం జరిగిందని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. పాలమూర్- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు నుండి కొడంగల్ నియోజకవర్గానికి కాలువల నిర్మాణానికి త్వరలోనే టెం దర్లు పిలువడం జరుగుతుందన్నారు. పేదల కోసం నిర్మిస్తున్న డబల్ బెడ్రూం ఇండ్లు గతంలో 3వేలు కేటాయించగా ఇప్పుడు అదనంగా మరో వెయ్యి ఇండ్లను మొత్తం 4వేల ఇండ్లను కెటాయించారు. నియోజకవర్గానికి అదనంగా ఎస్‌డిఎఫ్ నుండి 20 కోట్ల రూపాయాల నిధులను కెటాయించడం జరిగిం దన్నారు.

## ధాన్యం కొనుగోలు,చెల్లింపులలో జిల్లా ప్రథం స్థానం

**జిల్లా కలెక్టర్ ఎ.శరత్**

**సంగారెడ్డి బ్యూరో డిసెంబరు 4,ప్రభాతవార్త:**

వానకాలం వరికొనుగోలులో రాష్ట్రంలోనే సంగారెడ్డిజిల్లా ప్రథమస్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ ఎ.శరత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో వరికొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి వరికొనుగోలు చేశామని అన్నారు. జిల్లాలో 227 కేంద్రాలు ఏర్పాటు చేసి,34,978 మంది రైతుల నుండి 1,75,964 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని,25,965 మంది రైతులకు290.57 కోట్ల రుపాయాలు వారి ఖాతాలలో జమచేయడం జరిగిందని అన్నారు.మిగిలిన రైతులకు మూడు రోజులలోగా డబ్బులు జమచేయడం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలోని 32 జిల్లాలలో ధాన్యం కొనుగోలులో ఆన్లైన్ నమోదు,టాబ్ ఎంట్రీ రైతులకు డబ్బులు చెల్లింపులలో సంగారెడ్డిజిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని కలెక్టర్ ఎ.శరత్ తెలిపారు.

## మహనీయుల జ్ఞానసభను విజయవంతం చేయాలి

**మాడుగుల, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను ఆహ్వానిస్తున్న దృశ్యం

ఈ నెల 6వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిర్వహించే మహనీయుల జ్ఞానసభను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను పలువురు నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. మడుగుల మండలం నాగిళ్లలో నిర్వహించే జ్ఞానసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైస్ ఎంపి పి శంకర్‌నాయక్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సురమల్ల చెన్నయ్య, బరిగెల రాములు, బందెల జగన్, బోరింగ్ శ్రీను, హనుమండ్ల మహేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను సాదిద్దాం

**ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య**



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీపీసీసీ కార్యదర్శి, తదితరులు

**షాబాద్, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించి, ఆయన అడుగుజాడల్లో అందరం నడుద్దామని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు చాంద్‌పాషలతో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన కులంలో పుట్టిన అంబేద్కర్ నవ సమాజ స్థాపన కోసం అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా భారత రాజ్యాంగాన్ని రచించారు. 56 దేశాల రాజ్యాంగాన్ని చదివి అత్యుత్తమమైన భారతదేశ రాజ్యాంగాన్ని రచించి అందరి మన్ననలను పొందారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగమిచ్చిన హక్కుతోనే సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో జరగబోయే సమస్యలను సైతం ముందు చూపుతో ఆలోచించి వాటిని పరిష ్కరించేందుకు రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి విగ్రహాలను ప్రతి గ్రామంలో ప్రతి వాడలో నెలకొల్పి ఆయనను స్పూర్తిగా తీసుకుని యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉన్నతమైన చదువులు చదివినప్పుడే అణగారిన కులాల నుండి యువత ఎదగగాలరని తెలిపారు. కార్మికుల అభ్యున్నతి కోసం రోజుకు 8గంటల పని, కనీస వేతనం రాజ్యాంగంలో పొందుపర్చిన వ్యక్తి ఆయననేన్నారు. అలాంటి గొప్ప వ్యక్తిని యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

**డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భావితరాలకు ఆదర్శం**

**టీపీసీసీ కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి**

అంబేద్కర్ భావితాలరకు ఆదర్శమన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నేటి యువత నడిచి నవసమాజాన్ని నిర్మిద్దామన్నారు. కుల వివక్ష నిర్మూలనకు ఆయన కృషి ఎవరు మరువలేదని, కులాలు, మతాలకతీతంగా సమాజాన్ని రూపుదిద్దేవిధంగా ఆయన తీసుకున్న నిర్ణయాలు గొప్పవన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, నాయకులు రాచమల్ల సిద్దేశ్వర్, సున్నపు వసంతం, మాజీ సర్పంచ్ శేఖర్, ఖాజామియా, గ్రామస్థులు ఉన్నారు.



సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్ష పదవి కొరకు నామినేషన్ దాఖలు చేస్తున్న కౌన్సిలర్ బి.హరిప్రసాద్‌రావు

### సంస్కృతి టౌన్‌షిప్ వేల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలకు

## నామినేషన్ల పర్వం షురూ

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 4, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలో సంస్కృతి టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్ల పర్వం ఆదివారం ప్రారంభమైంది. ప్రతి రెండు సంవత్సరాల కొకమారు జరిగే ఎన్నికల్లో ఓంటింగ్ ద్వారా అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకుంటారు. ఈ నెల 18 వ తేదిన జరుగనున్న అసోసియేషన్ ఎన్నికలకు సోమవారం నాటితో నామినేషన్ల పర్వం పూర్తి కానుంది. టౌన్‌షిప్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్ష పదవికిగాను మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు హరిప్రసాద్ ప్యానెల్ 12 మంది సభ్యులు తమ నామినేషన్లను దాఖలు చేసినట్లు తెలిపారు.కౌన్సిలర్ హరిప్రసాద్‌కు మద్దతుగా పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు బద్దం జగన్‌మోహన్‌రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, ఆకిటి బాల్‌రెడ్డి లు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో తెలంగాణ అగ్రగామి

**కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి**



సభకు బయలుదేరి వెలుతున్న మంత్రి మల్లారెడ్డి, టీఆర్ఎస్ నేతలు

**మేడ్చల్, డిసెంబర్ 4. ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ సారద్యంలో తెలంగాణ అన్ని విదాల అభివృద్ధి సాదించి, దేశంలోనె ఆదర్శరాష్ట్రంగా నిలిచిందని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన సీఎం సభకు ఆదివారం మంత్రి మేడ్చల్ నాయకులతో కలిసి కండ్లకోయలోని ఓఆర్ఆర్ జంక్షన్ వద్ద నుంచి బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పేద ప్రజల సంక్షమమే ద్యేయంగా సీఎం కేసీఆర్ పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు ఎక్కడ చూసినా నీరాజనం పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నందారెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, పూడూర్ సర్పంచ్ బాబు యాదవ్, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, నాయకులు భాస్కర్‌యాదవ్, భాగ్యారెడ్డి, రామస్వామి, మధూకర్, శ్రీకాంత్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి

**గౌడవెల్లి సర్పంచ్ సురేందర్ ముదిరాజ్**



నిర్మాణ వనులను ప్రారంభించిన సర్పంచ్ సురేందర్ ముదిరాజ్

**మేడ్చల్, డిసెంబర్ 4. ప్రభాతవార్త :** గ్రామాన్ని అన్ని విదాల అభివృద్ది పరిచి ఆదర్శంగా నిలుపడమే తన లక్ష్యమని గౌడవెల్లి గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ అన్నాడు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో ఆదివారం అంగన్‌వాడి, కమ్యూనిటి భవణాల నిర్మాణపనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజా అవసరాల మేరకు మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నాడు. ముఖ్యంగా నీటి సరఫరా, వీది లైట్లు ఏర్పాటు చేసి సమస్యలు లేకుండా చూస్తున్నామని తెలిపాడు. అంగన్‌వాడి భవణం, కమ్యూనిటి హల్ నిర్మాణానికి గ్రామ పరిధిలోని హెచ్ఎం క్లూస్ కంపనీ యాజమాన్యం రూ. 18 లక్షల విరాళం అందజేస్తున్నారని, వారు ముందుకు వచ్చి సహకారం అందించడం అభినం దనీయమని అన్నాడు. గ్రామాభివృద్దిలో దాతల సహకారంతో పాటు గ్రామ ప్రజలు తోడ్పాటు అందిం చాలని కోరాడు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యులు సదానందగౌడ్, సుదర్శన్‌రెడ్డి, గణేష్ యాదవ్, రాజు గౌడ్, అంగన్‌వాడి టీచర్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

**పెద్దేముల్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** మనస్థాపంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలోని అడ్కిచెర్ల గ్రామానికి చెందిన బోయిని గోపాల్ (21) తనకు పెళ్ళి చేయమని పలుమార్లు తల్లిదండ్రులను కోరాడు. పలుమార్లు కోరిన తనకు పెళ్ళిచేయడం లేదని మనస్థాపంతో ఈ నెల 2న ఇంట్లో ఎవరు లేని సమయంలో ఏదో గుర్తు తెలియని పురుగుల మందు సేవించాడు. అనంతరం తన మిత్రుడికి ఫోన్‌చేసి చెప్పడంతో వారు తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని గాంధి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు ఆదివారం మృతిచెందాడు. మృతుడి తల్లి బోయిని నర్సమ్మ పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రవీందర్‌గౌడ్‌కు నాయకుల సన్మానం

**శంకర్‌పల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, మీర్జాగూడ సర్పంచ్ రవీందర్‌గౌడ్‌ను శంకర్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎండీ జిలానీ పాషా సన్మానించారు.



# చేవెళ్ల ఎమ్మెల్యేకు దామరిగిద్ద గుర్తుందా?

**-మా గ్రామానికి ఏమీ చేశారు? శుభోదయంతో ఎం లాభం?**

**-దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా సూటి ప్రశ్న**

**చేవెళ్ళ, డిసెంబరు 4, ప్రభాతవార్త :** చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు చేవెళ్ల మండలం దామరిగిద్ద గ్రామం గుర్తుందా? ఇప్పటి వరకు మా గ్రామంకు ఏం చేశారు? శుభోదంతో గ్రామాలల్లో ఎం లాభం ఉందంటూ దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా సూటిగా ప్రశ్నంచారు. ఈ నెల 5వ తేదిన దామరిగిద్ద గ్రామంలో శుభోదయం కార్యక్రమం ఉందని, మీ గ్రామానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వస్తున్నారని, ఉదయం పూజ టీఫిన్‌లు, నీళ్లు అన్ని హోటల్ నుండి వస్తాయి, మీరు ఉండి చూసుకోవాలని చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తాకు ఆదివారం ఫోన్ చేసి చెప్పారు. దీంతో దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశంగుప్తా మా గ్రామం చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్యకు గుర్తుందా?మా గ్రామంకు ఏం చేశారని వస్తున్నారని, శుభోదయంతో గ్రామాలకు ఎమన్న లాభం జరుగుతుందా? అని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్‌ను ఫోన్‌లో నిలదీశారు. దీంతో సమాదానం చెప్పలేక నీళ్లు నములుతూ పక్కన ఉన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఫోన్ ఇచ్చారు. అ.. హ..సర్పంచ్ సాబ్.. నేను ఏమ్మెల్యే కాలే యాదయ్యను మాట్లాడుతున్న సోమవారం ఉదయం శుభోదయం కార్యక్రమంలో బాగంగా దామరిగిద్ద గ్రామంకు వస్తున్నాం జర చూసుకోమన్నారు. మా గ్రామానికి ఎందుకు వస్తున్నావ్.. ఇపుడు మా దామరిగిద్ద గ్రామం గుర్తుకు వచ్చిందా? నిదుల మంజూరు చేసే ముందు మా గ్రామం గుర్తుకురాలేదా?మీకు ఇప్పటి వరకు మా గ్రామంకు ఎం చేశారు? ఎన్ని నిధులు మంజూరు చేశారు? చెప్పాలి? అధికార పార్టీ సర్పంచ్‌కు నిధులు మంజూరు చేయకుండా నీకు అనుకులంగా ఉన్నా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లకు నిధులు మంజూరు చేసేముందు దామరిగిద్ద గ్రామం గుర్తుకు లేదా?అంటూ నీలదీయడంతో చేసేదేమిలేక పక్కన ఉన్న చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఫోన్ ఇచ్చారు. దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశం గుప్తా గారు నేను ఎంపిపి విజయలక్ష్మిని మాట్లాడుతన్న సోమవారం ఉదయం అందరం వస్తున్నాం, శుభోదయంకు ఎమన్న కావాలంటే నాకు చేప్పు నేను ఉన్నాకధా గ్రామం అభివృద్ధికి అంటూ చెప్పారు. ఇప్పటి వరకు ఎలాంటి నిధులను ఎమ్మెల్యే కాలే యాదయ్య మంజూరు చేయకుండా తనపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని, సోంత పార్టీ సర్పంచులకు నిధులు ఇవ్వకుండా ఇతర పార్టీ సర్పంచులకు నిధులు ఇవ్వడంలో అంత్యర్యం ఎంటని దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశం గుప్తా ప్రశ్నించారు. దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశంగుప్తా ఎమో చేప్పున్నారని, చేవెళ్ల ఎంపిపి విజయలక్ష్మి పక్కనే ఉన్న మండల సీనియర్ నాయకుడు రమణారెడ్డికి ఫోన్ ఇచ్చారు. రేపు శుభోదయం కార్యక్రమం ఉంది, గ్రామంలో ఉండాలని, అన్ని నాకు తెలుసు గ్రామంకు ఎం కావాలన్న ఎంపిపికి,ఏమ్మెల్యేకు చేప్పి చెపిస్తాను. ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయలని సూచించారు. దామరిగిద్దకు నిధులు మంజూరులో వివక్ష చూపిన ఏమ్మెల్యే కాలే యాదయ్య మా గ్రామంకు ఎందుకు వస్తారన్న అంటూ దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశం గుప్తా ప్రశ్నించారు. గ్రామస్తులు ఎమన్న సమస్యలు అడిగితే కాకు సంబందంలేదు మీ ఇష్టం వస్తే రండి నేను కూడ ఊర్లోనే ఉంటానంటూ ఫోన్‌ను దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశంగుప్తా పెట్టేశారు. అదికార పార్టీ నాయకులకు సర్పంచులకు, ఏమ్మెల్యేకు జరిగిన సంభాషణ ఆదివారం మండలంలో చర్చంశానీయంగా మారింది.



మాట్లాడుతున్న యంఆర్‌పిఎస్ నాయకులు

## యంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడిగా మొండి శ్రీనివాస్

**పెద్దేముల్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** యంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడిగా మొండి శ్రీనివాస్ నియామకం అయ్యారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మల్లికార్జున్ మాదిగ అధ్వర్యంలో నిర్వహించిన మండల యంఆర్‌పిఎస్ మండల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా యంఆర్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ళ శివ హజరయ్యారు. ఈ సందర్భంగా కోళ్ళ శివ మాట్లాడుతూ యంఆర్‌పిఎస్‌ను సంస్థాపరంగా బలపరుచుకొని ఎస్‌సి వర్గీకరణ సాధించుకోవడం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జనవరి 6న బెంగుళూరులో నిర్వహించే జాతీయ మహసభను విజయవంతం చేయాలని అన్నారు. పెద్దేముల్ మండల యంఆర్‌పిఎస్ అధ్యక్షుడిగా మంబాపూర్ గ్రామానికి చెందిన మొండి శ్రీనివాస్, ఉపాధ్యాక్షుడిగా కోడి క్రిష్ణ మాదిగ, అధికార ప్రతినిధిగా తింసాన్‌పల్లి క్రిష్ణ, ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్, కార్యదర్శిగా అనిల్‌కుమార్, ప్రచార కార్యదర్శిగా సాయికుమార్, మోహన్, కోశాధికారిగా హరిసూధన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యంఎస్‌పి మండల ఇంచార్జ్ స్వామిదాసు, నాయకులు రవికుమార్, పుష్పలత, గుమ్మడి మలేల్శం, పెద్ద మైసప్ప, దావిద్, రాజు, సాయి, జగదీష్, రాజు,ఎంఆర్‌పిఎస్ నాయకులు గుడిసే గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

**మండల ఆర్ఐ రాజిరెడ్డి**

**పెద్దేముల్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని మండల ఆర్ఐ రాజిరెడ్డి అన్నారు. పెద్దేముల్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఓటరు నమోదు కోసం 46 ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాజిరెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ప్రతి పోలింగ్ స్టేషన్ నందు ఫారం 6 ద్వారా ఓటరు నమోదును, ఫారం 8 ద్వారా పేరు మార్పులు చేసుకోవచ్చని అన్నారు. గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాల ద్వారా ఫారం 6లో 142, ఫారం 8 ద్వారా 8 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఇట్టి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏలు బాలయ్య, రాములు పాల్గొన్నారు.



మంబాపూర్‌లో ఓటరు నమోదు దరఖాస్తు స్వీకరిస్తున్న ఆర్ఐ

# సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీగా స్వాగత ఏర్పాట్లు**

**సిఎం షాద్‌నగర్‌లో ఆగకుండా వెళ్లిపోయారు**

**నిరాశ పడ్డ అభిమానులు, కార్యకర్తలు**

**షాద్‌నగర్, డిసెంబర్ 4, (ప్రభాతవార్త) :** పాలమూరు జిల్లాలోని నూతన కల్కెట్టరేట్ కార్యాలయం ప్రారంభోత్సవం, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొ నడానికి తరలి వెళుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆదివారం షాద్‌నగర్‌లో ఘన స్వాగతం పలకడానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ బైపాస్‌లోని కేశంపేట చౌరస్తా వద్ద భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. దీంతో నియోజకవర్గంలోని కొందుర్గు, కేశంపేట, కొత్తూరు, నందిగామ, చౌదరిగూడ, ఫరూఖ్‌నగర్ మండలాల నుంచి భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. అంగరంగ వైభవంగా కేసీఆర్ స్వాగతం కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో షాద్‌నగర్ బైపాస్ పూర్తిగా గులాబిమయంగా మారిపోయింది... ఉదయం 10 గంటల నుంచే భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు తరలి రావడంతో షాద్‌నగర్ ఏసీపీ కుషాల్కర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పాడకుండా చూసుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కాన్వాయ్ 12.45 నిమిషాలకు షాద్‌నగర్‌కు చేరుకున్న తరుణంలో అభిమానులు, కార్యకర్తలు ఒక్కసారిగా కేరింతలు కొడుతూ జై కేసీఆర్, జై అంజన్న అంటు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. భారీగా గులాబీ బెలూన్లు, కాగితాలు గాలిలోకి వదిలి సంబరాలు చేసుకున్నారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ షాద్‌నగర్‌లో అగకుండా వెళ్లిపోవడంతో ఒక్కసారిగా అభిమానులు నిరాశపడ్డారు.

**నిరాశ పడ్డా అభిమానులు**

మహబూబ్‌నగర్‌లో జరగబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలకు వెళుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ షాద్‌నగర్‌లో అగి అభిమానులకు అభివాదం చేస్తాడు అను కొని భారీగా తరలి వచ్చిన అభిమానులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి అగకపోవడంతో నిరాశ పడ్డారు. కనీసం రెండు నిమిషాలైనా అగి ఉండి ఉంటే బాగుండును అనుకుంటూ అభిమానులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

**సమయ భావం వల్లే సీఎం ఇక్కడ అగలేదు : ఎమ్మెల్యే.**

ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబ్‌నగర్‌లో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు లేటు అవుతుందనే ఇక్కడ అగలేదని, అందుకు కార్యకర్తలు, అభిమానులు నిరాశ చెందవద్దని స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అభిమానులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రికి భారీగా స్వాగతం పలకడానికి నియోజకవర్గం నుంచి వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు, అభిమానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. సమయ భావం లేకనే ముఖ్యమంత్రి ఆగలేదని ప్రతిఒక్కరు ఈ విషాయాన్ని అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, దేశానికే దిక్సూచిగా నిలబడిన ఘన మన తెలంగాణకు దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట, ఫరూఖ్‌నగర్ ఎంపీపీలు రవీందర్ యాదవ్, ఖాజాఇద్రీస్, కేశంపేట, ఫరూక్‌నగర్ జడ్పీటీసీలు విశాలశ్రావణ్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, మాజీ ఛైర్మన్ విశ్వం, ఆయా మండలాల టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, మహిళానాయకురాలు రాజ్యలక్ష్మీ, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



సిఎంకు స్వాగతం పలకడానికి భారీగా తరలి వచ్చిన పార్టీ నాయకులు